# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 04 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 08


## మోదీ సర్కార్ దగా

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**ప్రజాపక్షం/ సదాశివపేట :** వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో కార్మికులు ,కర్షకులు , పేద ప్రజలకు మోడీ సర్కార్ దగా చేసినందని సిపిఐ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ అన్నారు. సదా శివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శ్రామిక మహిళ కార్యదర్శి అనూసుజతో కలిసి జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ మాట్లాడుతూ వేతన జీవులకు ఊరట కల్పిస్తు న్నామని చెప్పి అదే మాటలతో జనాలను మోసం చేసి దేశాన్ని కార్పోరేట్లకు ఆదాని ,అంబాని లకు తాకట్టు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ లో అధికారం బిజెపి కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధికి ఏలాంటి నిధులు తేకపోవడం దు ర్మార్గమని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనుసూజా బుజ్జమ్మ, విజ యలక్ష్మి , ఉర్మిళ తులసి లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. సోమ వారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ కేంద్ర జిడిపిలో తెలంగాణ వాటా శాతం ఉ న్నప్పటికి ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుండి పన్నుల రూపంలో రూ.26వేల కోట్లు కేంద్రానికి వెళ్ళాయని కేంద్ర బడ్జెట్‌లో తెలంగా ణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, బిజెపికి 8 ఎంపిలను ఇచ్చిన తెలంగాణ ప్ర జలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. అనేకసార్లు రాష్ట్ర ప్ర భు త్వం నుండి ప్రతిపాదనలు పంపినా బుట్టదాఖలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం బి జెపి పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తుందని ఆ రోపించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోందని దు య్య బట్టారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపించిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిజాంపేట మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రులు, టీచర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ అమలు చేయడం జరిగిందని జిల్లాలో మండలానికి ఒక పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసామన్నారు. ఈ పోలింగ్ లో పట్టభద్రులకు, టీచర్లకు వేరువేరుగా పోలింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగా నిజాంపేట మండ లంలోని పోలింగ్ కేంద్రంలో డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, లైటింగ్స్ అన్ని అందుబాటు లో ఉన్నాయన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు వాడుకు న్నామని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాలను ఉపయోగించుకుంటా మని, బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ నా మినేషన్ల పర్వం ప్రారంభమైందని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచార విషయంలో తప్పకుండా ఆర్డీవో నుండి అనుమతి పొందాలన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ దృష్టిలో పెట్టుకుని శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్క పార్టీ అభ్యర్థి, ఇండి పెండెంట్ అభ్యర్థులు ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలని సూచించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాటు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ ఇమాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

### హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలె క్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఆర్జిదారుల నుండి దరఖా స్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.అట్టి ఆర్జీలను సత్వరమే పరి ష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలె క్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖా స్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, డిఆర్డిఒ మేన శ్రీను, జడ్పీ సిఇఒ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు దమ్ముంటే నిధులు తెప్పించాలి

### మోదీ వద్ద మోకరిల్లాలని కడియం, కొమ్మూరి హితువు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కేంద్రమంత్రులు, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు దమ్ముంటే కేంద్రాన్ని ఒప్పించి నిధులు తేవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. అవస రమైతే మోదీ ముందు మోహరిల్లాలని హితవు పలికారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను విస్మరించడాన్ని నిరసిస్తూ టిపిసిసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం జనగామ చౌరస్తాలో ప్లేకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అందుకు ముందు అంబేద్కర్ విగ్రహాని కి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ నుండి 8 మంది ఎంపిలకు ఇచ్చినా కేంద్రం ఎందుకు చిన్నచూపు చూస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ పట్ల మోదీ మొదటి నుండి వ్యతిరేకంగానే ఉన్నారని, నిండు పార్లమెంట్‌లోనే వి మర్శలు చేశారన్నారు. కేంద్ర బడ్జెట్‌పై గొప్పలు చెప్పు కున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు మీడియా సమావేశా లకే పరిమితం అవుతారన్నారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ లు మోదీ వద్ద గంగిరెద్దుల్లా తలూపడం తప్ప ఎందుకు న ధులు తేలేదని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రవేశపెట్టగానే హైద రాబాద్‌లో మీడియా సమావేశాలు పెట్టి గొప్పలు చెప్పుకు న్నారని ఎద్దేవా చేశారు. దేశమంటే మట్టికాదోయ్ అంటు పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు తప్ప దేశంలో తెలం గాణ ఉందన్న విషయాన్ని ఎందుకు మరిచిపోయారని మండిపడ్డారు. తెలంగాణ విభజన హామీలను కూడా అ మలు చేయడం లేదని, కోచ్ ఫ్యాక్టరి, ఐఐటి, ఐఐఎం ఇ లా అనేక వినతులు చేసినా ఏ ఒక్కదానికి నిధులు కేటా యించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు నిధులు వరద కురిపించారని, పోవరానికి జాతీయ హోదా కల్పించడం లో పాటు అమరావతికి నిధులు కేటాయించారన్నారు. ని ర్మలా సీతారమన్ న్యూస్ రీడర్ మాత్రమే అని అమె సర్పం



చ్‌గా, ఎంపిటిసిగా, జడ్‌సిటిసి, ఎమ్మెల్యే, మంత్రిగా పనిచే యలేదన్నారు. దొడ్డిదారిలో వచ్చిన అమెకు ప్రజల సమ స్యలు ఏం తెలుసునని ప్రశ్నించారు. మోదీ ప్రధానమంత్రి గా ఉంటే అసలు తెలంగాణ రాయపోయేదని, కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టే పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం కల్లు తెరిచి తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయ సం స్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌చంద ర్‌రెడ్డి, గంగం నర్సింహరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కోళ్ల రవి, బాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు..వేల గొంతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## సినీగేయ రచయిత, కళా నాయకుల స్టేట్ కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఈనెల 7 న జరిగే మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని సినీగేయ రచయిత, కళా నాయకుల స్టేట్ కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్ అన్నారు. హలో మాదిగ.. చలో హైదరాబాద్... లక్షల డప్పులు... వేల గొంతుల వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ మాదిగ అధ్యక్షతన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఈనెల 7వ తారీఖున హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు.. వేల గొంతుల కార్యక్రమాన్ని మాదిగ సమాజం, వివిధ కులాల వాయిద్యాలను సంకనేసుకొని హైదరాబాద్ కు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం , అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి, అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. గుండె జబ్బులు ఉన్న పిల్లల కోసం పోరాటం చేసి ఆరోగ్యశ్రీని తీసుకురావడం జరిగిందని, వితంతువులకు వికలాంగులకు పెన్షన్ ఇవ్వడం కోసం పోరాటం చేసి సాధించడం జరిగిందన్నారు. ఇంతటి మహోత్తరమైన పోరాటం చేసినటువంటి మందకృష్ణకు అండగా మద్దతుగా అన్ని కులాల, వర్గాల ప్రజలందరూ చలో హైదరాబాద్‌కు కదలాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే తెలంగాణలో మొట్టమొదటి సారిగా నేనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిమంది ప్రలోభాలకు తాలోగ్గి యూటర్న్ తీసుకోవడం జరిగిందని, ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి చెప్పిన మాటను రిటన్ తీసుకోవడం అనేది చాలా విచారకరమైన, బాధాకరమైన విషయమన్నారు. సామాజిక న్యాయం కోసం సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా తాచ్చారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, నర్సంపేట మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, ఐక్య ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, అడ్వకేట్ బోట్ల పవన్, సీనియర్ నాయకులు బొట్ల ప్రతాప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల పద్మశాలి యూత్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం నాయకులు ఆడెపు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నాగుల నరేందర్ ఉపాధ్యక్షులు దూడం రవి, కొలిపాక ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మాటేటి రమేష్, కోశాధికారి అడిచర్ల తిరుపతి, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఏలగొండ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు సంఘం శ్రావణ్, మండల అధ్యక్షులు దూడం రాజు ప్రధాన కార్యదర్శి కుడికాల రాజేందర్, వివిధ గ్రామాల్లోని పద్మశాలి మండల నాయకులు యువజన నాయకులు, పాల్గొన్నారు.

# దండోరా ఉద్యమానికి తుడుం దెబ్బ మద్దతుల



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా చౌరస్తాలో కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత కృష్ణ సభాధ్యక్షతలో వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఈ నెల 7న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరగబోవు లక్ష డప్పులు వేలాది గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ, ఆదివాసీ ఉప తెగలు తుడుందెబ్బ నేతృత్వంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని వట్టం ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రామణాల లక్ష్మయ్య, ఎంఆర్‌పిఎస్ ఆదివాసీ సంఘాల రాష్ట్ర సమన్వయ కర్త పుట్ట రవి మాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్, నాయకపోడ్ దెబ్బ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్నే ధనుంజయ్, నాయకపోడ్ తుడుందెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మీకాంత, తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఎందరో విద్యావంతులను చేసిన ఉపాధ్యాయుడు కనుకుంట్ల సతీష్ సేవలు అభినందనీయమని రిటైర్డ్ పిజి హెచ్‌ఎం ఘంటా రామ్ రెడ్డి అన్నారు. సోమవారం భీమారంలో జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా 41 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎందరినో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. నీరుకుళ్ల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నీరుకుళ్ల పాఠశాల పూర్వ విద్యార్థి మంగ రాజన్న అధ్యక్షత వహించగా, జల్లారపు రామస్వామి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న కె.సతీష్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుందూరు నరసింహారెడ్డి, రామ్ నరసింహ చారి, ఈ. నరసింహారెడ్డి, ఐ. కృష్ణారెడ్డి.ఎం. సదానందం, ఎన్. సంపత్, పెరుమాండ్ల సాంబమూర్తి,కోటగిరి శ్రీనివాస్, మనోహర్, సిహెచ్ రవి, పొన్నగంటి రమేష్, పావుశెట్టి సంతోష్, డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,పసుల వెంకటస్వామి, కోల రాజేందర్, కోటిలింగం, ఏ. రమేష్. సుద్దాల రాజేందర్,అర్షం సదానందం, పావుశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మండలంలోని రాజుపేట పీసా గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎంపీఓ రాంమోహన్ అన్నారు. నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ శివారులోని ఇటీవల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఎంపీఓ పరిశీలించి నోటీస్సులను సోమవారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ గ్రామమని, గ్రామంలో పీసా నిబంధనలను వర్తిస్తాయని, ఈ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు

**ప్రజాపక్షం/ములుగు టౌన్:** ప్రొఫెషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారాయి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్టేటస్ ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో సోమవారం ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ములుగు స్టేషన్ సిబ్బంది, స్టేట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ వరంగల్ సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ భూపాలపల్లి సిబ్బంది, పోలీస్ వెంకటాపూర్ సిబ్బంది కలిసి సంయుక్తంగా నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలం అబ్బాపూర్, మల్లంపల్లి, జాకారం, శ్రీరాములపల్లి గ్రామాల్లో, వెంకటాపూర్ మండల పరిధిలోని ఇంచెన్ చెరుపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మందిని ముద్దాయిలును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో 46 లీటర్ల నాటు సారాయి, 100 కిలోల చక్కెరను నాలుగు కిలోల ఈస్ట్ ఫౌడర్‌ను స్వాధీనం చేసుకొని 1300 లీటర్ల పులియబెట్టిన చక్కెర పానకంను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటిండెంట్ భూపాలపల్లి లింగయ్య, ములుగు ఎక్సైజ్ సిఐ సుధీర్‌కుమార్, డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ సిఐ రాజసమ్మయ్య, ములుగు ఎక్సైజ్ ఎస్ఐ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటిండెంట్ ప్రదీప్‌రావు మాట్లాడుతూ నాటు సారాయి తాగడం వలన కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని కాబట్టి అట్టి మహమ్మారిని రూపుమాపాలని తెలిపారు. నాటు సారా తయారు చేసే వారిపై అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పిఎస్ బిందు 2341 మిర్చి సీడ్‌తో అధిక దిగుబడి



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రాజుపేట పంచాయతీ పరిధిలోని దేవనగరం గ్రామానికి చెందిన రైతు ఉదయ్ ప్రకాష్ తన పంట భూమిలో వేసిన ప్రజ్వల్ సీడ్స్ వారి పిఎస్ బిం ధు 2341 మిరప సీడ్ పంటను మార్కెట్ ఆఫీసర్స్ ఏ మల్లయ్య జి శ్రీకాంత్ రైతు క్షేత్ర సందర్శన చేసి 210మంది స్థానిక రైతులతో కంపెనీకి చెందిన ప్లేకార్డ్స్‌తో ప్రదర్శన చేశారు. పంట వేసిన రైతు ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రజ్వల్ సీడ్స్ వారి పిఎస్ బింధు 2341 మిరప పంట కాపు, పూత, కాయ సైజు కలర్ చాలా బాగున్నాయని ఎకరంకు 30 నుండి 35 క్వింటాలు దిగుమతి వస్తుందని అనుకుంటున్నారని అన్నారు. మరల వచ్చే సీజన్‌కు కూడా ఇదే సీడ్ పెడతానని రైతులకు అధిక దిగుబడి రావడానికి ఒక్కసారి బిందు 2341 పంట వాడి చూడండని రైతులను కోరారు.

## బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రం పై వివక్షతను నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు కేటాయించడం బిజెపి అధికార దాహాన్ని ప్రదర్శించడమేనని, తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రపోయిన వెంకటేశ్వర్లు, పెల్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఎండి ఉస్మాన్, గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ, బోనస్ అందరికీ రైతులకు వర్తింప చేయాలి



**ప్రజాపక్షం / నర్సంపేట :** రైతు రుణ మాఫీ, బోనస్ అందరికీ రైతులకు వర్తింప చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నర్సంపేట మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు ఋణ మాఫీ అని చెప్పి కొందరి రైతులకే చేసిందని రూ.42వేల కోట్లు ఋణ మాఫీ చేసేది ఉండగా కేవలం రూ.18 వేల కోట్లు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే మిగిలిన రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, కొమ్మల్ల గోపాల్ రెడ్డి, మోతే పద్మ నాభ రెడ్డి, మోటూరి రవి, కందుల రాజీ రెడ్డి, లకిడే రాజేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై హనుమకొండలో కాంగ్రెస్ నిరసన

పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/హనుమకొండ** : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడం పట్ల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో హనుమకొండ జిల్లా అశోక జంక్షన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం సరికాదన్నారు. రాష్ట్రంలో 8మంది ఎంపిలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా నిధులు తేవడం వారి పనితనానికి నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి వందల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, ఎన్‌డిఎ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్య వంతులని బిజెపి వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీరు మారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పిసిసి సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ,కార్పొరేటర్లు జక్కుల రవి,మామిండ్ల రాజు,సయ్యద్ విజశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అంకుస్, బంక సంపత్,నాయిని లక్ష్మి రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,లీగల్ సెల్ రాజ్ కుమార్ నాయకులు పులి రాజు, కూర వెంకట్, మార్క విజయ్, సారంగం, నసీం జా, కుర్షిద్, నలుబోల సతీష్, చీకటి ఆనంద్, డాక్టర్ శ్రవణ్, నల్ల సత్యనారాయణ, బాబాయ్, ధనుంజయ్, కోన శ్రీకర్, జాఫర్ , హరిసింగ్, అరూరి సాంబయ్య, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్,ఓరుగంటి పూర్ణ,మనోహర్,రమేష్, దర్గా రవి, కొండ నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## వేద వ్యాస పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** వెంకటాపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస పాఠశాలలో సోమవారం వసంత పంచమి సందర్భంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం సరస్వతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూజారి రఘు హాజరై ఐదు సంవత్సరాలు నాలుగు సంవత్సరాల వి ద్యార్థులు అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదవ్యాస స్కూల్ కరస్పాండెంట్ పోశాల వీరమల్లు మట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా నాలుగు ఐదు సంవత్సరాల పిల్లలకు మంచి రోజు సందర్భంగా అక్షరాభ్యాసం నేర్పిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. దాదాపు 35 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. వేదవ్యాస పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాల అమలుకు ఉద్యమాలే రాచబాట

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):**ఆదివాసీ చట్టాల అమలుకు ఉద్యమాలే రాచబాట అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సతీష్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల హక్కులు, అభివృద్ధి ఫలాలు కోసం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 244(1) ఆర్టికల్ ఐదవ షెడ్యూల్ ద్వారా ఆదివాసులకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిని అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. వెంకటాపురం (జెడ్) సర్వే నెంబర్ 4/1,4/2, 68, 69 ప్రభుత్వ భూములు వీటిని ఆక్రమించి వెంచర్లు నిర్మించి క్రయ విక్రయాలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో నియమ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, బహుళ అంతస్థులు కడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు కాకుండా గిరిజనేతరులతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములు కొన్న, అమ్మిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షులు కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, నరసింహారావు, శ్రీను, శంకర్, నాగరాజు, రాజ్‌కుమార్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ క్యాన్సర్‌పై అవగాహన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఫిబ్రవరి 4న జరుపుకునే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ హన్మకొండలోని కాళోజి కళా క్షేత్రంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని ప్రతిమ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యురాలు డాక్టర్ హరిణి బోయినిపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4న ఫౌండేషన్ 2,000 మంది పాల్గొనే వాకథాన్ ను కూడా నిర్వహిస్తున్నది. ఈ వాకథాన్ పబ్లిక్ గార్డెన్స్ లో ప్రారంభమై కాళోజి కళా క్షేత్రం వద్ద ముగుస్తుందని, ఇది క్యాన్సర్ రహిత భవిష్యత్తు వైపు సమిష్టి పురోగతిని సూచిస్తుందని, ఈ కార్యక్రమం ఆశ, నివారణ, ముందస్తు గుర్తింపు సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కమ్యూనిటీ సభ్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, స్వచ్ఛంద సేవకులను ఒకచోట చేర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను పెంచుతూ, ప్రఖ్యాత తెలుగు సినీ నటి, క్యాన్సర్ నుండి బయటపడిన గౌతమి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, క్యాన్సర్ ను అధిగమించడంలో ఆమె స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పంచుకుంటారని, ఆమెతో పాటు, అనేక మంది క్యాన్సర్ నుండి బయటపడిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. క్యాన్సర్ కు చికిత్స చేయదగినదని, ముందస్తుగా గుర్తించడం, చికిత్స అందించడంతో నివారణ సాధ్యం అనే సందేశాన్ని ప్రజలందరికి తెలియపరుస్తామన్నారు. క్యాన్సర్ ఇకపై మరణశిక్ష కాదని అని, వైద్య శాస్త్రంలో పురోగతితో, ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స ప్రాణాలను కాపాడుతుందని, తమ లక్ష్యం ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రజలు భయం లేకుండా వైద్య సహాయం పొందేలా ప్రోత్సహించడం తమ ఉద్దేశ్యం అన్నారు. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం, అవగాహన , ఆశను వ్యాప్తి చేయడంలో అందరూ తమతో కలిసి రావాలని తాము కోరుతున్నామన్నారు.క్యాన్సర్ కు వ్యతిరేకంగా పోరాటంలో మనం ఒక అడుగు ముందుకు వేస్తున్నందున ఫిబ్రవరి 4న తమతో చేరి కలిసి, మార్పు తీసుకురావాలని కోరారు.

## పేదవాళ్ళ ఆరోగ్యమే దేశానికి శ్రీరామ రక్ష

ఏటూరునాగారం బిజెపి మండలాధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి



**ప్రజాపక్షం/ఏటూరునాగారం** :గతంలో 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్నే ఆలోచించేలా చేసిన మన మోడీ సర్కార్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనతో ప్రతి పౌరుడికి ఆరోగ్య రక్ష కల్పించిన విషయం మనకు విధితమే. కాగా తాజాగా ప్రకటించిన బడ్జెట్ సమావేశాల్లో కూడా క్యాన్సర్ నివారణకు ఉపయోగించే 7 రకాల ఔషదాల మీద ట్యాక్స్‌లను తగ్గించి పేద, మధ్య, తరగతి ప్రజల పక్షాన ఆలోచించి ఇది పేదల ప్రభుత్వమని మరొక్క మారు నిరూపించడం జరిగిందని బిజెపి మండలాధ్యక్షుడు చక్రవర్తి అన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే తల్లి మృతి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్యతోపాటు కాంగ్రెస్ పార్టికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టి, బిఆర్ఎస్, బిజెపి పార్టి నాయకులు భారీగా తరలివచ్చి పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నేడు సదరం స్లాట్ బుకింగ్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సదరం స్లాట్ కోసం మీసేవా కేంద్రాల్లో మంగళవారం బుకింగ్‌చేసుకోవాల్సిందిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూధన్‌రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ఆదేశాలనుసారం జిల్లాలో దివ్యాంగులకు వైకల్యపరీక్షలను ఈ సదరం క్యాంప్ ద్వారా నిర్వహించి అర్హత గలవారికి సదరం సర్టిఫికెట్లను ఇచ్చేందుకు గాను మంగళవారం మద్యాహ్నం 12గంటలకు అన్ని మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ




**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన జలేంద్ర చారి, మనోహర్ చారి తండ్రి ఈశ్వరయ్య మరణించగా వారి దశ దిశ కర్మ కార్యక్రమంలో నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి పాల్గొని ఈశ్వరయ్య చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షులు పెండం రామానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, దుగ్గొండి మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, వల్లే శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నిషిధర్ రెడ్డి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు గా రేగొండ మండలానికి చెందిన ఏడు నూతుల నీషిధర్ రెడ్డిని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యండల లక్ష్మి నారాయణ, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కడకంచి రమేష్ సోమవారం ప్రకటించారు. గతంలో నిషిధర్ రెడ్డి భూపాలపల్లి అసెంబ్లీ కన్వీనర్ గా రేగొండ మండల సర్పంచిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ పరంగా నాపై మరోసారి నమ్మకం ఉంచి జయశంకర్ భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి కొనసాగే అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగారపు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) చంద్రశేఖర్ జి.గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్, వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్ర రెడ్డి, కన్నం యుగంధర్ లకు నా ఎన్నికకు సహకరించిన వారందరికీ నిషిధర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీసులకు పతకాల పంట



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్2025లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు పతకాలను సాధించి జిల్లా పోలీసు శాఖ పేరు నిలబెట్టారు. ఈ మేరకు పతకాలుసాధించిన క్రీడాకారులను జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు. కరీంనగర్‌లో జరిగిన ఈ పోలీస్ స్పోర్ట్స్ మీట్ జనవరి 28నుండి ఫిబ్రవరి 1వరకూ జరిగాయి. ఈ క్రీడల్లో మహబూబాబాద జిల్లా నుండి పాల్గొన్నక్రీడాకారులు 4స్వర్ణం, 4రజిత, 4కాంస్య పతకాలు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ చాంబర్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# రేగోడు తహసిల్దార్‌గా దత్తురెడ్డి

**ప్రజాపక్షం/రేగోడ్‌:** తహసిల్దార్ నరేష్ చార్మినార్ జోన్ సంగారెడ్డి బదిలీ కాగా రేగోడు డిప్యూటీ తాసిల్దార్ దత్తు రెడ్డికి తహసిల్దార్‌గా బాధ్యతలు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు రేగోడు డిప్యూటీ తహసిల్దార్‌గా దత్తురెడ్డికి పెద్ద శంకరంపేట గోదాం ఇన్చార్జిగా డిప్యూటేషన్ పై నర్సాపూర్ డిప్యూటీ తహసిల్దార్‌గా పని చేశారు.

# 7న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సభ



**ప్రజాపక్షం/నిజాంపేట్‌:** నిజాంపేట మండల కేంద్రంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తలపెట్టిన లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగన్న గారి ఏర్పాటు చేసిన లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుంచి మాదిగ బిడ్డలు యువకుల మేధావులు అధిక సంఖ్యలోహాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాట అమర్, సుధాకర్, స్వామి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర కల్యాణం

**ప్రజాపక్షం/నిజాంపేట్‌:** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంటలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి 24వ పవిత్రోత్సవం బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామని ఆలయ పురోహితులు పంచాంగం రమణ చార్యులు అన్నారు. ఆయన మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి 24వ పవిత్రోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం గ్రామస్తులు సహకారంతో బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుకుంటామన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పురోహితులు సుదర్శన చార్యులు,హరి ప్రసాద్ చార్యులు, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, గ్రామస్తులు కంతారెడ్డి చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాద గౌడ్, విశ్వనాథం, మాజీ సర్పంచ్ తమ్మన్న గారి కృష్ణవేణి, మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతల స్వామి, మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంగళి రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సౌకర్యం

**ప్రజాపక్షం/నిజాంపేట్‌:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ తిరుమల స్వామి రథసప్తమి జాతర సందర్భంగా మంచినీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని సందర్శించామని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు జాతర మూడు రోజులపాటు భక్తులకు త్రాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని, భక్తులకు సౌకర్యార్థం మంచినీటి నల్లాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్ బజార్ రమేష్, మిషన్ భగీరథ హెల్పర్స్ పాల్గొన్నారు.

# ఊరూ—వాడా వసంతపంచమి పూజలు



**ప్రజాపక్షం/రేగోడ్‌:** మండలంలోని గోకర్ణేశ్వర వీర హనుమాన్ మందిరంలోని శ్రీవసంత పంచమి పండుగ సందర్భంగా హనుమాన్ గడి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివునికి ప్రత్యేక అభిషేకం చేయించారు ఈ అనంతరం అఖండ జ్యోతి దీపాని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పూజారి మహేష్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని చాకరిమెట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పూజలు చేశారు. సోమవారం వసంత పంచమి సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మండపంలో సరస్వతిదేవికి లక్ష పుష్పార్చన ఆలయ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో చేయగా ఎమ్మెల్యే హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సీతారామచంద్రస్వామిని సైతం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్‌గుప్తా, ఇమ్మడి శ్రీనివాస్, గూడురు యాదాగౌడ్, శ్రీశైలంయాదవ్, నర్సింగరావు, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



**నిజాంపేట్‌:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచి శ్రీ తిరుమల స్వామి ఆలయంలో సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ అన్నారు. అన్నప్రాసరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామిరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్, రాజిరెడ్డి, కాకి రాజయ్య, తుమ్మల రమేష్, ఎల్లా గౌడ్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, బాల్ రెడ్డి, భానుప్రసాద్ రెడ్డి,జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన



దుర్గ మాతను సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతీదేవి రూపంలో అలంకరించారు. ఆలయ అర్చకులు పార్థివ శర్మ వేకువజామునే అమ్మవారికి పంచామృత అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధరకాల పుష్పాలు, హంస, వీణ, పుస్తకాలు, పలకలు, పెన్నులతో సరస్వతి దేవి రూపంలో అత్యంత సుందరంగా అలంకరించారు. సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం భక్తులకు వనదుర్గాదేవి దర్శనం కల్పించారు. అమ్మ దర్శనానికి భక్తులు బారులు తీరారు. చల్లంగా చూడమ్మా వన దుర్గమ్మ తల్లి అంటూ వేడుకున్నారు. అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



**గజ్వేల్‌:** శ్రీ పంచమి పర్వదినాన వర్గల్ క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది. వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకొని క్షేత్ర సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, సోమవారం తెల్లవారుజామున శ్రీవిద్యాసరస్వతి అమ్మవారికి వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి శ్రీ పంచమి వేడుకలకు అంకురార్పణ చేశారు. పది వేలకు పైగా అక్షరాభ్యాసాలు జరిగినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి నేతృత్వంలో ఆలయం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా, రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు కరుణాకర్‌రెడ్డి, విజయ కుమార్ తదితరులు పర్యవేక్షించారు.







# స్పీకర్ బండ ప్రకాష్‌ను కలిసిన సత్యనారాయణ ముదిరాజ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి దేవాలయ గర్భగుడి గడప ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను మనోహరాబాద్ మండల కార్మిక సంఘం అధ్యక్షులు వీరబోయిన సత్యనారాయణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి కాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తముఖి పోచమ్మ ఉత్సవాలు

**ప్రజాపక్షం/ కొండాపూర్‌:** మండలంలోని తొగర్ పల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీ సప్తముఖి పోచమ్మ దేవి దశమ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురు ప్రార్థన ,అఖండ దీపారాదన, అమ్మవారి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో శ్రీ సూక్త ,పురుష సూక్త రుద్రసమక చమకలతో అభిషేకం నిర్వహించారు. సోమవారం గురు ప్రార్థన ,గోపూజ, వరుణ, యానము ,కలశస్థాపన ,నవ చండీ పారాయణం ,నేడు తేదిన స్థాపిత మంటప పూజలు ,మంటప దేవతా హోమాలు, రుద్ర హోమం, బలి ప్రధానం మమపూర్ణహుతి,తో పాటు బోనాలు తీసి ఉత్సవాలుముగుస్తాయని ఆలయ ధర్మకర్త ప్రసాద్‌గౌడ్, తెలిపారు.

# ఆంజనేయ స్వామి సన్నిధిలో ఎంఎ ముఖీమ్



**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి విగ్రహ ,శిఖర ద్వజస్థంభన ప్రతిష్ట మహోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనబీన్ పౌండేషన్ చైర్మన్ ఎం.ఏ ముఖిమ్ ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, మాజీ వినోద్ కుమార్, మన బీన్ పౌండేషన్ సదాశివపేట అధ్యక్షులు పాల్గొని అంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన భీన్ పౌండేషణ్ సభ్యులు మునిపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** కుల గణ సర్వే అధారంగా జనాభ ప్రాతిపదికన బీసిలకు రిజర్వేషన్లు కల్పిస్తు రానున్న స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 5న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనచారి పిలుపునిచ్చారు. సొమవారం అయన హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు అదివారం వరంగల్‌లో జరిగిన రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితిలో తీసుకున్న నిర్ణయం మేరకు ధర్నా చేసేందుకు పలుపునిచ్చామని పేర్కోన్నారు. సమావేశంలో బీసి నాయకులు మాటూరి స్వామి, గూళ్ల శ్రీనివాస్, భాస్కర్‌చారి, ఉప్పలశ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ గడప ప్రతిష్ట

**ప్రజాపక్షం/మనోహరాబాద్‌:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ముదిరాజ్ కులదైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణం జరుగుతుంది. సోమవారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కరాటే మాస్టర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు వీరబోయిన నరేష్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఆలయ గర్భగుడి గడప ప్రతిష్టపనవైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, మల్కాజ్గిరిమాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి లు హాజరై గడప ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు సత్కరించారు. పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి, తాజా మాజీ సర్పంచులు కర్రె నాగభూషణం ముదిరాజ్, పంజా బిక్షపతి ముదిరాజ్, మనోహరాబాద్ మండల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్, మండలం మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, పార్టీలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలు



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అందరు అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈనెల 10న జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీల్లో మెప్మా, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్‌కుమార్, డిడబ్లుఓ లక్ష్మి కాంత్‌రెడ్డి, మెప్మా పిడి హన్మంత్‌రెడ్డి. మున్సిపల్ కమిషనర్లు, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరూరి రమేష్‌కు పరామర్శ

ప్రజాపక్షం/జఫర్‌గడ్: బీజేపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ తల్లి మృతిచెందగా వారి పార్థీవదేహానికి స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## యశస్వినిరెడ్డికి అభినందన



ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల ఎస్సీ, ఎస్టీ, బీసీసెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్ నాయక్, కాడబోయిన గణేష్, కాంగ్రెస్ అధ్యక్షులు బోగాల మాలతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోనగిరి యాకస్వామి, దావెర అనిల్‌కుమార్, రవి, నర్సయ్య, రవి పాల్గొన్నారు.

# లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌పై జాతీయ వర్క్‌షాప్



ప్రజాపక్షం/ పటాన్‌చెరు: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆద్వర్యంలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) లు జనరేటివ్ ఏఐ అనే అంశంపై ఈ నెల 13,14 తేదీలలో జాతీయ వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో పాల్గొనే వారికి ఆ రెండు అంశాలపై పరివర్తనాత్మక ప్రపంచంలో బలమైన పునాదిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఎల్ఎల్ఎం లు జనరేటీవ్, ఏఐ పద్ధతులను అమలు చేయడంలో వారి నైపుణ్యాలను పెంపొందించడానికి కార్యక్రమానికి రూపకల్పన చేసినట్టు కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రిజా ,డాక్టర్ బిఎం నాయుడు, తెలియజేశారు. ఎల్ఎల్ఎం జనరేటివ్ ఏఐల పరిచయం ఏఐలో నీతి సవాళ్లు రియల్, వరల్డ్ ఆప్లికేషన్లు కేస్ స్టడీస్ వంటి అనేక కీలకమైనఅంశాలను ఈ రెండు రోజుల కార్యక్రమంలో విశదీకరిస్తామన్నారు. ఇందులో పాల్గొని వారు వివిధ డోమైన్ లలో ట్రాన్స్ ఫార్మర్ అర్కిటెక్చర్ లు జనరేటీవ్ టెక్స్ట్ మోడళ్లు మల్టీ మోడల్ ఏఐ ఆప్లికేషన్‌లతో సహా ఏఐలో అత్యాధునిక పురోగతులను అన్వేషించి అవకాశాన్ని కూడా పొందుతారని తెలిపారు. ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన గౌరవనీయమైన రిసోర్స్ పర్సన్‌లు ఆయా సెషన్ లకు నాయకత్వం వహిస్తారని వారిలో హైదరాబాద్ విశ్వవిద్యాయం ప్రోఫెసర్ సిబా ఉదగత కోల్‌కత్త ఇండియన్ స్టాటికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ అన్సుమన్ బెనర్జీ ఐఐటి ఖరగ్ పూర్ ప్రొపెసర్ అనిమేష్ ముఖర్జీ ఐఐటి హదరాబాద్ ప్రొపెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్ బెంగళూరులోని శ్యామ్ సింగ్ లిమిటెడ్, సీనియర్ డైరెక్టర్ ప్రవీణ్ ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ వర్క్ షాపులో విద్యావేత్తలు పరిశోదక విద్యార్తులు బిటెక్ ఎంటెక్, ఎమ్మెస్సీ స్థాయి విద్యార్థులు పాల్గొనవచ్చని వారు డేటా సైన్స్ రంగాలలో సమగ్ర జ్ఞానం ఆచరణాత్మక అనుభవం విలువైన పరిశ్రమ అంతారాష్ట్రలు నెట్ వర్కింగ్ అవకాశాలు ఈ రంగంలో భవిష్య పురోగతికి సంసిద్ధతను పొందవచ్చన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 11వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమసమన్వయకర్తలు డాక్టర్ కి కృష్ణ ,డాక్టర్ డి మల్లి కార్జున్‌రెడ్డిలను సంప్రదించాలని వీరు కోరుచున్నారు.

# ప్రజావాణికి 63 దరఖాస్తులు.. పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి ప్రజలు 63 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులునుద్దేశించి మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను మళ్లి మళ్లీ వస్తున్నాయని ఆలా రాకుండా అదికారులు వచ్చిన పిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులకు ఆయా శాఖల వారిగా పింపిచనున్నట్లు తెలిపారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖ 28. పౌరపరఫరాల శాఖ 3, మార్క్‌ఫెడ్ 1, సర్వే ల్యాండ్ రికార్డు 6, పంచాయతీ ,పిటీ విభాగం, 2 , పంచాయతీరాజ్, 4, డిఆర్‌డిఓ 4, పిడిమెప్మా,1, మున్సిపల్ విభాగము 3, మొత్తం వెల్ఫేర్ డిపార్మెంటట్ 5, విద్యాశాఖ 1, పశువు వైద్య శాఖ, 1 వైద్య ఆరోగ్యశాఖ, 1, పోలీస్ శాఖ, 1, రవాణా శాఖ, రెగ్యులేటర్ శాఖలు 2 ,మొత్తం 63 దరఖాస్తులు అందాయని తెలిపారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాదురి, డిఆర్ఓ పద్మజ రాణి ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జైలు సందర్శన



ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి :జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ ,గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని ఖైదీలు బెరక్లూ క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కు తెలియజేశారు. వారికి ఖైదీలతో వారికి సమయానికి బైల్స్ ములాఖత్ అందుతున్నాయి. కేసులు పరిష్కిరంచేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగింది. ఖైదీల కోసం వండే కూరగాయలు ,బియ్యం ఉన్న గదిని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం కోసం సహకారం

ప్రజాపక్షం/ సదాశివపేట : గ్రామీణ ప్రాంతాలలో ఆద్యాత్మిక భావం పెంపొందించేలా నూతన దేవాలయం నిర్మాణం కోసం సహకారాన్ని మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్ అందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని క్యాసారంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం కోసం పటాన్చెరు మాజీ ఎంపీపీ జి శ్రీశైలం యాదవ్‌రూ. లక్ష లు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, కుర్మ, సంఘం అద్యక్షులు క్యాసారం గ్రామం సాయి ,శ్రీనివాస్ దమ్మరి రాంచంద్రయ్య, మైలారం ప్రభాకర్,శంపురం, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమం పరిశీలన

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఆదేశాల మేరకు ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి అమీన్‌పూర్ మండలంలోని అమీన్‌పూర్ గ్రామములో గలదినెస్ట్ వృద్ధ ఆశ్రమం పర్యవేక్షించి అందులో గల వృద్దులతో ముఖాముఖి నిర్వహించారు. ఏదయినా ఇబ్బందులు ఉంటే తెలియ చేయ్యాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేసారు. ఆర్‌డిఓ వెంట జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి అమీన్‌పూర్ తహసీల్దార్ రాధా, ఆశ్రమ నిర్వాహకులు ఎం. అరుణ వంశీ కృష్ణ, మండల గిర్దవార్లు పాల్గొన్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

ప్రజాపక్షం/బెజ్జంకి: బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ సోమవారం తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కులగణ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్న సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు,మానకొండూర్ ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు.

## నీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదు

ప్రజాపక్షం/ కమలాపూర్:వేసవి కాలాన్నిదృష్టిలో ఉంచుకోని ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్ఈ. మల్లేశం ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండలంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి, మంచినీటి సరఫరాలోపం లేకుండా ఉండే విధంగా ముందస్తు సమస్యలను గుర్తించాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్‌డబ్ల్యూస్ మల్లేశం తమ సిబ్బందితో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రమణ రెడ్డితో కలిసి కమలాపూర్ గ్రామంలోని బిసి కాలనీ, కాశీంపల్లి ప్రాంతాలను అదే విధంగా ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యే వాటర్ ట్యాంకులను, పైప్ లైన్లను మొదలగు వాటిని పరిశీలించడం జరిగింది. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయవద్దని మల్లేశం హెచ్చరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ అనిల్, ఏఈ లక్ష్మి పతి, గ్రిడ్ ఏఈ కిరణ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నెక్కొండలో వసంత పంచమి



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి అలయంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. శ్యామల నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజైన పంచమి పర్వదినాన సరస్వతీ అమ్మవారి జన్మదినం కావడంతో శ్రీ సూక్త విధానంలో అమ్మవారికి భక్తులు, ఆలయ పూజారులు, పంచామృత అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు జరిపారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో పిల్లలతో ఓనమాలు దిద్దించారు. కుడికాల సుధాకర్, బొల్లం పూర్ణ చందర్, గుండెబోయిన రాములు, హరీష్ ప్రవీణ్, రాధిక, రుక్మిణి, విశాలాక్షి, స్వర్ణలత, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## కోడ్‌తో పథకాలను ఆపేందుకు కుట్ర



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : ప్రభుత్వ పథకాలను పెండింగ్ వేస్తూ పండుగ చేసుకుంటున్నారని ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఫథకాలకు ప్రజలను దూరం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు,సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో సంగారెడ్డి ,సదాశివపేట పట్టణాల అబివృద్ధికి ఎస్‌డిఎఫ్ నిధుల ద్వార సంగారెడ్డి పట్టణానికి రూ. 50 కోట్లు ,సదాశివపేట మున్సిపాల్టీకి రూ.25 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం మారడంతో సంగారెడ్డి పట్టణంలో మొత్తం 53 పెండింగ్ పనులకు గాను 527.50 లక్షలు, సదాశివపేట పట్టణంలో 141 పనులకు గాను 830 లక్షల అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పేరుతో సంక్షేమ పథకాలను ఆపేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని చింతా ప్రభాకర్ ఆరోపించారు. తెలివిగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా పాలన కొనసాగిస్తుందన్నారు. సిడిసి మాజీ చైర్మేన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అద్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు , మండల పార్టీ అద్యక్షుడు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, అంజనేయులు , విఠల్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో వెల్లువెత్తిన నిరసన



**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కెటాయింపులో తెలంగాణకు మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి తగిన నిధులు, ప్రాజెక్టులు సాధించేంత వరకు పోరాడుతాం అది మా బాధ్యత అని కేంద్రం తెలంగాణకు నిధులు ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కుమార్, గోనె మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, చిలువేరు సంపత్, నలమాస రమేష్, నీరటి చంద్రయ్య, కృష్ణమూర్తి, వెంకన్న, శ్రీనివాస్, యాకయ్య, రమేష్, ఐలేష్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సహాయం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చిన్న ఏల్లాపురం గ్రామానికి చెందిన మీసా బీరయ్య మరణించారు. వారి మృతి పట్ల గ్రామ మాజీ సర్పంచ్ ధరంసోత్ బాలునాయక్ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం ఆందించారు. లక్కం సాయిలుమాజీ ఉపసర్పంచ్,ఆవుల పగిడి ఎలసాని సోమయ్య,మటన్ వెంకన్న, గోసుల బిచ్చం, తుమ్మల మహేందర్, గడ్డల కోమరయ్య,గోసుల అనిల్,బోడ వినోద్‌కుమర్,బానోత్ రాకేశ్,కోల సాయి,గోసుల మల్లేష్, చందు, చింటూ, నవీన్, మనోహర్, యశోద, మల్లయ్య పాల్గొన్నారు.

# కొత్త తండాకు బోరు మంజూరు

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజుల గట్టు గ్రామ శివారు హరిచంద్ర గ్రామ పంచాయితీ లోని కొత్త తండా లోని ప్రజలకు ఇక నీటి కష్టాలు తీరనున్నాయి. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళినాయక్ సహకారంతో బోరు మంజూరు చేయుటకు హామీ ఇచ్చారని, కొత్త తండాలో బోరు వెయ్యబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారని అన్నారు. తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాగా తండా ప్రజల కష్టాలు తెలుసుకొని కాంగ్రేస్ పార్టి సినియర్ నాయకులు డిఎస్ బాలునాయక్ కృషితో బోరు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు స్థానికులతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అర్రేం వీరస్వామి, రాజునాయక్‌లు తదితరులు పాల్గోన్నారు.



# ఈ ఏడాది కూడా గుండు సున్నా ఇచ్చింది



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి మళ్లీ గత బడ్జెట్ వలె ఈ ఏడాది మళ్లీ మోడీ ప్రభుత్వం గుండు సున్నా ఇచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను చిన్నచూపు చూస్తున్న ప్రధాని మోడీ, అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట రాంనర్సింహారెడ్డి మండల కాంగ్రెస్ తరపున హసన్‌పర్తిలోనల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్లు బిల్లా ఉదయ్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగాలపల్లి తిరుపతి, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ శ్రీనివాస్‌యాదవ్, జోరుక పూల, చిర్ర విజయ్‌కుమార్, ఎల్ఐసీ వెంకన్న, మేడిపల్లి మదన్‌గౌడ్, మండల సీనియర్ నాయకులు, గ్రామాధ్యక్షులు ప్రభాకర్, రమేశ్, రాజు, చాణిక్యరెడ్డి, కిషన్, సునీల్, మండల మహిళా వైస్ ప్రెసిడెంట్ బత్తుల స్వామి, జన్ను రవి, పుల్ల రవి దయాకర్, మాజీ యూత్ అధ్యక్షుడు సారం చరణ్, చంటిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరుణ్ కుటుంబానికి అండగా ఉందాం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బైరాన్‌పల్లి యువజన కాంగ్రెస్ నాయకుడు లోకిని తరుణ్ సంవత్సరిక కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ పాల్గొన్నారు. తరుణ్ మృతితో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. యువజన కాంగ్రెస్ తరుణ్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో తరుణ్ కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేటప్పుడు తరుణ్ కుటుంబాన్ని మొదటి లబ్ధిదారు కుటు ంబంగా ఎన్నుకోవాలని ఇందిరమ్మ కమిటీకి సూచించారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కల్లెబోయిన రవి కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. రవికుమార్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు కల్లెబోయిన కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనబోయిన రామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిఆల్ల ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, బస్కె ప్రణయ్, నియోజకవర్గ అధ్యోఉడు ఆవుల పవన్, మండలాధ్యక్షుడు వీర సుధాకర్, స్థానిక నాయకులు జట్టి యుగంధర్, రుద్రారపు అనిల్, రేమిడి నితిన్, ముల్కలపెల్లి రవికుమార్, కల్లెబోయిన రాజ్‌కుమార్, జట్టి సంజయ్, సాయికృష్ణ, కొల చందు, మౌటం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# 7న లక్ష డప్పులు—వేయి గొంతుకలు మహాప్రదర్శన



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఈ నెల 7 వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్పి మండల అధ్యక్షుడు జిల్లెల నాగరాజు కోరారు. సోమవారం మండలంలోని సురారం గ్రామంలో గోడ పత్రికలను ఆవిశ్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 7వ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కంకనబద్దులై తరలి రావాలని పిలుపునిచ్చారు.మందకృష్ణ ఆదేశాల మేరకు మండలం నుండి భారీ సంఖ్యలో తరలి రావాలని ప్రతీ ఇంటినుండి ఒక్కరు హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకుడు తూటిచెర్ల దుర్గయ్య,ఎమ్మార్పిస్ మండల సహాయ కార్యదర్శి తోడుచెర్ల బాలమల్లు,ఎనగందుల సుందర్,పుల్యాల దుర్గయ్య,పుల్లెల సారయ్య, పుల్యాల వీరయ్య, మల్లయ్య, వెంకటేష్,తోడుచర్ల సుమన్, రవి,పుల్లెల దుర్గయ్య, పోచయ్య, మల్లక్క, కాలువ బానయ్య, జగదీష్, ఆత్కూరి మహేష్, కొమ్మలి, పెంటయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంబరపడుతున్న దేశరాజ్ పల్లె



**ప్రజాపక్షం/కమలాపూర్:** దేశరాజుపల్లె ప్రజలంతా కలిసిమెలిసి ఉంటూ వారి పనులు వారు చేసుకుంటూ వారి పిల్లల భవిష్యత్తు కోసం కూలి పనులకు సైతం వెళ్ళి ఆ కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. ఆ పల్లె కమలాపూర్ మండల కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికి సరైన వాహనాల సౌకర్యాలు లేక ఆటోలలో ప్రయాణిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు.మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ దేశరాజుపల్లి నుంచి ఉప్పల్ కు వెళ్ళే రహదారిలో వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేయించారు. అదే విధంగా ఆ పల్లె నుంచి కమలాపూర్ కి తార్ రోడ్డు సౌకర్యాన్ని కల్పించి పల్లె వెలుగు బస్సు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆ తారు రోడ్డు గుంతలమయం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హుజురాబాద్ నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్‌బాబు నియోజకవర్గ ప్రజల సమస్యలను మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామం ఎంపిక కాగా సంక్షేమ పథకాలనుఅర్హులకు అధికారులు తెలిపిన నివేదిక ప్రకా రం అందుతున్నాయి. దేశరాజు పల్లిలోని 645 మందికి రైతుభరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 127 మందికి రేషన్ కార్డులు, 383 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అర్హులకు అందజేశారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇదిలా ఉండగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.




# ఎలక్ట్రికల్ రైల్ 100 ఏళ్ల ఉత్సవం

**ప్రజాపక్షం/నెక్కొండ:** భారతదేశంలో ఆయిల్ తో నడిచే రైలు ఇంజన్ల ను వాటి విధానాన్ని కన్నా మెరుగైన తక్కువ సమయంలో ఎలక్ట్రికల్ రైల్ ఇంజన్ల ద్వారా గమ్యానికి చేరుకోవడం కోసం ఎలక్ట్రికల్ ఇంజన్ తయారు చేసి మొట్ట మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టారని, అది 2025 ఫిబ్రవరి 5 తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నెక్కొండ రైల్వే సిబ్బంది రైల్వే స్టేషన్ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం 97 రైల్వే ఇంజన్లు ఎలక్ట్రికల్ తో నడుస్తున్నాయని, దేశంలో దాదాపుగా రైల్వే విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని, ప్రయాణికులు సుదీర్ఘ ప్రయాణం ఎంతో సులువుగా చేస్తున్నారని,సీని యర్ డిఇఇ, ఎడిఇఇ, టిఆర్‌డి, డికెజె ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ ఉద్దేశించి సిహెచ్ రాజు అన్నారు. రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్, పాఠశాలల్లో తనిఖీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని పలు ప్రభుత్వ హాస్టల్లో కళాశాలలో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆగ్రహానికి గురైన విషయం విదితమే. దీనిపై సోమవారం జిల్లా అధికారుల బృందం మండలంలోని టిఆర్‌జెసి కస్తూరిబా పోస్టు మెట్రిక్ బాలుర, బాలికల, హాస్టళ్లను అధికారుల బృందం తనిఖీ చేసింది. అధికారుల బృందం ఒక నివేదిక తయారు చేసి కలెక్టర్ కి ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. అధికారుల బృందంతో తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారిణి రత్నమాల ఉన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన డీలర్ చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సోమవారం బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ నాగపూరి సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, పసునూరి యకూబ్ రెడ్డి, చెడుపాక యాకయ్య, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, విరస్వామి, అంజయ్య, ప్రభాకర్, కృష్ణ మూర్తి, రవి, బందు యాకయ్య, మహేందర్, రామ్ నర్సయ్య, యాకయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నియామకంపై కృతజ్ఞత

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షునిగా రెండోసారి గంటా రవికుమార్‌ను అధిష్టానం ఎన్నుకుంది. రవికుమార్ మాట్లాడుతూ.. తనను రెండోసారి బిజెపి అధ్యక్షునిగా కొనసాగే అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతమయ్యేలా శ్రమిస్తానన్నారు.

# బస్ సీటు కోసం కొట్టుకున్న మహిళలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉచిత బస్ ప్రయాణం పుణ్యమా అని మహిళలు శిఖలు, శిఖలు పట్టుకుని కొట్టుకునే స్థాయికి దారి తీస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ప్రయాణ ప్రాంగణం వద్ద సోమవారం బస్ సీటు కోసం మహిళలు ఒకరిపై ఒకరు కొట్టుకున్న ఘటన చోటు చేసుకోవడంతో నెట్టింట వైరల్ గా మారింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఉచిత బస్ ప్రయాణం మహిళలు కొట్టుకున్న తీరుపై ఆసక్తి రేపుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రానికి నిత్యం మహిళల తాకిడి భారీ స్థాయిలో పెరిగింది. కాళేశ్వరం క్షేత్రానికి వివిధ డిపోల నుండి నడుస్తున్న ఆర్టీసి బస్సులు మహిళ ల ప్రయాణాలతో కిక్కిరిసిపోతుండగా తిరుగు ప్రయాణంలోసీట్ల కోసం మహిళలు బసుల వెంట పరుగులు తీయడమే కాకుండా బస్సులు ఎక్కే ప్రవేశ ద్వారం వద్ద తోపులాటలకు సైతం వెనుకాడటం లేదు. అనేక సందర్భాల్లో బస్ సీట్ల కోసం మహిళలు ఒకరినొకరు తిట్టుకునే పరిస్థితులే కాకుండా కాళేశ్వరం ప్రయాణ ప్రాంగణం వద్ద మహిళలు కొట్టుకునే స్థాయికి దారి తీయడం చర్చనీయాంశంగా మారింది.



## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలసి పాల్గొని కట్ చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. మండలంలోని జింకురాం తండా గ్రామంలోని మహిళలకు దుపట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటొత్ హమ్యా నాయక్, వార్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణ మాచార్యులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఉస్మాన్, గుగులోత్ శ్రీనివాస్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..**



ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇం చార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో భారీ కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు





**ప్రజాపక్షం/టేకుమట్ల :**టేకుమట్ల మండలంలోని శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన వసంత పంచమి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన చిన్నారుల అక్షరాభ్యాసం, సరస్వతి పూజ, హోమ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాఠశాల యజమాన్యం భారతీయ సంస్కృతిక సాంప్రదాయాలు పాటిస్తూ,చిన్నపిల్లల సమక్షంలో ఇలా ప్రతి ఏటా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థి దశలో విద్యతో పాటు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను నేర్పించడం వల్ల భవిష్యత్ తరాలకు అందించటానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో సాంకేతిక మోజులో పడి మన సంప్రదాయాలను మరిచిపోతున్నారని, వాటిని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు పాఠశాల కరస్పాండెంట్ మియాపూర్ హరీష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కత్తి సంపత్ గౌడ్, కొయ్యల చిరంజీవి, తోట గట్టయ్య, గునిగంటి మహేందర్ గౌడ్, వంగ నరేష్, వైనాల యశ్వంత్, పోలు దాసరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన బిసిలకు సీట్లు కేటాయించాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ

**ప్రజాపక్షం/మరిపెడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్‌స్వామి అన్నారు. మరిపెడ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన మండల కమిటి ఎన్నికల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా ఉన్నబిసిలకు చట్టసభల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని తగిన స్థానాల్లో బిసిలకు సముచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటి ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్,మరిపెడ పట్టణ అధ్యక్షుడిగా దేవరశెట్టి లక్ష్మి నారాయణ ఎన్నికయ్యారు.

## ప్రజావాణి దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ప్రజావాణి కార్యక్రమంలో వ చ్చే ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సో మవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ ంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్ట ర్లు బిఎస్ లత, గౌతమ్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రాయాసల కు ఓర్చి వస్తరని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగావ్యవహరించడంతో పా టు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అ న్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫి ర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవా ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుసూధ న్, జివాకర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా అ ధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులుసిబ్బందిపాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష తగదు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష తగదని భీమ్‌గల్ మండల పార్టీ అధ్యక్షులు బొదిరె స్వామి అన్నారు. సోమవారం భీమ్‌గల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిఎం మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపారని కేటాయింపులో అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీసెల్ అధ్యక్షులు అనంతరావు, ఎస్టీసెల్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర బాబు, మహిళా అధ్యక్షురాలు కల్పన, బీసీసెల్ అధ్యక్షులు కోరాడి రాజు, మల్లెల లక్ష్మ ణ్, సిహెచ్.గంగాధర్, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొర్కంటి రాజేష్, మూడేడ్ల అశోక్, వల్లి, చింటూ, మహేష్, శివ, సాయిబాబా, గంగాధర్, కిషన్, సురేష్, రమేష్, జుబేర్, నవీద్, జిశాన్,నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

## మారుతినగర్‌లో వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**నిజామాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని మారుతినగర్‌లో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్సుఎసిపి నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది రైడ్ చేసి ఒక నిర్వాహకురాలిని, ముగ్గురు బాధిత మహిళలను, ఒక విటుడు, నగదు 3660 రూపాయలు, రెండు నిరోద్ ప్యాకెట్లు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వోకి అప్పగించారు.

## నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నులి పురుగుల నివారణకు చేపట్టే మందుల పంపిణీ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 10,2025 జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 706 అంగన్‌వాడి కేంద్రాల్లోని పిల్లలకు, 695 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలు, 53 జూనియర్ కళాశాలలో యువకులు మొత్తం 2,27,251 మంది 119 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు , ఆశ కార్యకర్తలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు.

జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 495 మంది ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు,వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు.ఫిబ్రవరి 10,2025 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17,2025 నాడు అందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనేమియా వంటి వ్యాధి విస్తరణ తగ్గిపోతుందని అన్నారు.